విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 01, ఫిబ్రవరి 2024 4పేజీలు

నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి : అప్తా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో 6,100 ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం తీర్మానించినందుకు అప్తా సంఘం హర్షం ప్రకటిస్తున్నామని కానీ ఎన్నో పోరాటాలతో రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి అమలు చేస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నెల్లూరుజిల్లా అధ్యక్ష కార్యదర్శులు బచ్చుదేవిడ్ చిన్న బాబు, కంచర్ల మధుసూదన రావుసంయుక్త ప్రకటన లో తెలియజేసారు , గత ఐదు సంవత్సరాలు గా వై.ఎస్.ఆర్ ప్రభుత్వం మెగా డి.ఎస్.సి ని ప్రకటిస్తారని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ సోదరుల ఆశల పై నీరు చల్లినట్లుగా ఈ డి ఎస్.సి నోటిఫికేషన్ ఉందని వారు తమ బాధను వ్యక్తం చేశారు, కేంద్రం మన రాష్ట్రం లో 50000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటు లో ప్రకటిస్తే రాష్ట్రప్రభుత్వం 6,100 పోస్టులు ప్రకటించడం నిరుద్యోగులకు నిరాశ కలిగించే విషయం అని వారు పత్రికలకు తెలిపారు. అంతే కాకుండా ఉపాధ్యాయ పోస్టులులా మిగతా ఉద్యోగాలకూ అప్రెంటిస్ విధానాన్ని ప్రకటిస్తారా? అని వారు ప్రశ్నించారు. ఈ కేబినెట్ సమావేశంలో ఐ ఆర్ ప్రకటిస్తారేమో అని ఆశగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు నిరాశ ఎదురైంది అని అప్తా సంఘనాయకులు తెలిపారు.

పేదలకు అత్యుత్తమ

విద్యా అవకాశాలు కల్పించిన జగనన్న:ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:పేద పిల్లలకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలను కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు అదాల ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. మేరకు ఆయన నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 22వ డివిజన్ పరిధిలోని బీవీ నగర్ కేవీఆర్ స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబులపంపిణీ కార్యక్రమానికి బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బీవీ నగర్లోని కేవీఆర్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబ్ లనుఎంపీ అదాల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థివిద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు_కోసం నాణ్యవంతమైన విద్యను అందించడమే కాకుండా కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఇంగ్లీష్మీడియం చదువులను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టి అంతర్జాతీయ ప్రమాణాలతోకూడిన విద్యను పేద, మధ్య తరగతి విద్యార్థి విద్యార్థులకు అందిస్తున్నారని ఎంపీ తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికిఅండగానిలవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. బీవీ నగర్ లోని కేవీఆర్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో అత్యధికంగా 280 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్స్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయప్రకాష్, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట

విశాలాంధ్ర - గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర రెడ్డి పాల్గొని కంప్యూటర్ బటన్ నొక్కి ఈ నిధులు విడుదల చేశారు మండలంలోని 1033 పొదువ సంఘాలు,10177 మంది సభ్యులు,8.17 లక్షల ఈ నిధులు విడుదల చేశారు పొదుపు సంఘాలకు వడ్డీ రాయితీ క్రింద ప్రభుత్వం నిధుల్లో విడుదల చేస్తున్న సంగతి తెలిసింది ఇప్పుడు విడుదల చేసిన నిధులు నాలుగోవ విడతకు చెందినవి వెలుగు కార్యాలయం నిర్వహించిన ఈ నిధులు పంపిణీ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం అశోక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్ జెడ్పిటిసి బాపిరెడ్డి మరియు వైఎస్సీపీ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాపులూరి కృష్ణ, మరియు వెలుగు కార్యాలయ సిబ్బంది మరియు భారీగా మహిళలు పాల్గొన్నారు

రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్లను నియమించుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఎన్నికలు సమీపిస్తున్నందున ఎన్నికలలో పాల్గొనే రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారంకలెక్టర్ ఛాంబరులో గుర్తింపుపొందినరాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియామకం చేశారని,మిగిలిన వారు కూడా పూర్తిస్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. రాజకీయ పార్టీలతో ప్రతివారం సమావేశం నిర్వహిస్తున్నామని వారు కోరిన ప్రకారం ప్రతి సమాచారం అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న 2317 పోలింగ్ స్టేషన్లకు 2317 మంది బిఎల్ఓ లను 232 మంది సూపర్వైజర్ నియమించినట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల వినియోగంపై యువతకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని, ముందుగా తెలిపిన సమాచారం మేరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ఈవీఎంల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తుది ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైయస్ఆర్సీపీ నుండి వై మురళీధర్ రెడ్డి, టిడిపి నుండి ఎస్కే రసూల్, బిజెపి నుండి బి శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి ఎ బాల సుధాకర్, సిపిఎం నుండి దయాకర్ పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి మన జగనన్న: మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: మహిళా పక్షపాతి జగనన్న అని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం స్థానిక జనవనరుల శాఖ కార్యాలయ ఆవరణములో నాలుగో విడత చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో అక్క చెల్లెళ్లకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే పొదుపు మహిళలకు వైయస్సార్ ఆసరా పథకం ద్వారా మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో నగదు జమ జమ చేయడం జరిగిందన్నారు నాలుగో విడత లో చెక్కులు పంపిణీ చేయడం ద్వారా పూర్తిగా రుణమాఫీ అయిందని అన్నారు రాష్ట్రంలో ఎనిమిది లక్ష మహిళలకు 25వేల ల 750 కోట్ల రూపాయలు నాలుగు విడతల్లో చెల్లిస్తానని చెప్పి మూడు విడతల్లో 19700 కోట్లు వారి ఖాతాలో జమ చేశారని తెలిపారు మహిళ మహిళలను ఆర్థిక అభివృద్ధి కల్పిస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు విద్య ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు వైద్యశాలలను అనేక కార్యక్రమసుందరీకరించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు రైతుల రైతు భరోసా విదేశీ విద్యకు చేయూత 25 లక్షలతో ఆరోగ్యశ్రీ ఉత్తరమైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి పార్టీలకు కుల మతాల అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన అన్నారు మా అన్నగారు మేకపాటి రాజమోహన్ రెడ్డి నియోజకవర్గంలో విద్య కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు దీని కారణంగా ఉదయగిరిలో ఇంజనీరింగ్ కాలేజ్ కృష్ణాపురంలో నవోదయ పాఠశాల తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూనియర్ కాలేజీలో హైస్కూల్లో ఏర్పాటు చేశామన్నారు నా జీవిత ప్రజల సేవ కోసమే అంకితం చేస్తానని మొదటగా మహిళలు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేకపాటి తెలిపారు ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మాడి సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ రెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి జిల్లా కోఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్ చెప్తా చూడు ఎంపిటిసిలు మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటీసీలు మాజీ సర్పంచులు పాల్గొన్నారు

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా

గుడ్లూరు రానున్న నారా భువనేశ్వరి

విశాలాంధ్ర -గుడ్లూరు: నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొనేందుకు, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నేడు గుడ్లూరు వస్తున్నారు గుడ్లూరు గ్రామంలోని కర్పూరపు సుబ్రహ్మణ్యం, పువ్వాడి చినవెంకయ్య కుటుంబాలను పరామర్శిస్తారు. అనంతరం గుడ్లూరు మండలంలో ని దారకానిపాడు గ్రామంలో దగ్గుబాటి వెంకటేశ్వర్లు కుటుంబాని పరామర్శిస్తారు .తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ కమిటీలలో సభ్యులు కార్యకర్తలు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, మండల నాయకులు తెలిపారు.

కాకర్ల సురేష్ పలువురికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని కృష్ణంపల్లి గంగుల వారి చెరువుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బుధవారం ఆర్థిక సాయం అందజే గత గంగుల వారి చెరువుపల్లి చెందిన అనంతరాజు రామరాజు అనారోగ్యంతో నారాయణ హాస్పిటల్ చికిత్స పొందుతుండగా కృష్ణంపల్లికి చెందిన దుగ్గిన బోయిన వంశీ నడుమ సమస్యతో బాధపడుతున్నారని తెలుగుదేశం నాయకులు కాకల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన వారి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాకల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు జల్సా యాదవ్ హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ భవనం నందు ఆల్ ఆంధ్ర ప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ ను ఏ పీ ఎన్ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు,నాయుడు వెంకటస్వామి ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో ఏ పీ ఎన్ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి బి.వెంకటేశ్వర్లు,అసోసియేట్ అధ్యక్షులు ఎన్. ఆంజనేయవర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. రామకృష్ణ,సంయుక్త కార్యదర్శి ఈ.విజయ కుమార్,ఆల్ ఆంధ్ర ప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సందీప్ చక్రవర్తి కార్యదర్శి విద్యా సాగర్, నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు రత్నయ్య,రఫీలు పాల్గొన్నారు.

వైసిపి సిద్ధం సభలో కటౌట్లు పంచింగ్ బ్యాగులు ఏర్పాటు చేసిన వారిపై

చర్యలు తీసుకోవాలి

దేగల దొర స్వామి నాయుడు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: విశాఖపట్నం జిల్లా తగరపువలస భీముని పట్టణంలో జరిగిన వైసిపి సిద్ధం బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును కించపరిచేలా కటౌట్లు ఏర్పాటు చేయడం వైసిపి దాష్టికత్వానికి నిదర్శనం రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా కట్‌అవుట్లు పంచింగ్ బ్యాగులు పెట్టి సైకోతత్వానికి దారి తీసే విధంగా ప్రవర్తిస్తున్నారు ఈ మేరకు జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దొర స్వామి నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చంద్రబాబు కటౌట్ లకు పంచింగ్ బ్యాగులు ఏర్పాటు చేసి వైకాపా కార్యకర్తలు దాడికి దిగేలా ప్రేరేపించారని ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రచారాలకు వెళ్లే తమ నాయకులు కార్యకర్తలపై వైకాపా వాళ్లు ఇదే విధమైన దాడులు జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు ఈ విషయమై పోలీసు వారు కూడా సభల దగ్గర ఇటువంటి వాటిని ప్రోత్సహించడం మంచిది కాదుఏదైనా రాజకీయపరంగా ఎదుర్కోవాలి కానీ చేతకాని వాడిలా కార్యకర్తలు తోటి ఇలాంటి పనులు చేయిస్తే ప్రజలు త్వరలోనే ఇంటికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటారని జనసేన నాయకులు జోలికి కానీ కార్యకర్తల జోలికి గాని తెలుగుదేశం కార్యకర్తలు జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని పోత్తులో భాగంగా ఇరు పార్టీలు రాజ్యాంగానికి గౌరవించి ఎటువంటి ఉద్రేకపూరితము కాకుండా సమన్వయంతో ఉంటున్నామని మరల ఇదే విధంగా పునరావృతమైతే జనసేన తెలుగుదేశం పార్టీల నుంచి పెద్ద ఎత్తున ఆందోళన ఎదుర్కోవాల్సిన పరిస్థితి వైసీపీకి ఎదురవుతుంది కావున పోలీసు వారు సభల దగ్గర ఇలాంటివి జరగనీయకుండా చూడాలని జనసేన పార్టీ నుంచి తెలియజేస్తున్నాము మరోసారి వైకాపా వాళ్లు ఇలా చేస్తే ఎలా చేయాలో అలా చేసే విధంగా జనసేన తెలుగుదేశం పార్టీ వాళ్లకు తెలుసని తెలియజేస్తున్నాను

ప్రజలకు ఎమ్మెల్యే మేకపాటి జవాబుదారీతనం

: అర్జీలిచ్చిన వారి సమస్య పరిష్కరించి రాతపూర్వకంగా తెలియచేస్తున్న వైనం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రజాప్రతినిధికి సమస్య పరిష్కారం కోసం ఇచ్చిన అర్జీలు ఎన్నో బుట్టదాఖలై సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్న తరుణంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తనకు ప్రజలు అందచేస్తున్న ప్రతి అర్జీకి, తాను సచివాలయంలో ఏర్పాటు చేసిన సమ్యస్యా నమోదు పుస్తకంలో నమోదు అవుతున్న ప్రతి సమస్యకు జవాబుదారీతనంగా వ్యవహరిస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం ఎమ్మెల్యే మేకపాటి తన ఉన్నతభ్యాసం, నూతన కార్యాచరణతో కూడిన రాజకీయాన్ని కలగలిపి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సమస్యా నమోదు పుస్తకాన్ని ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని అన్ని సచివాలయాల పరిధిలో ఈ పుస్తకాన్ని ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ప్రజలు తెలుపుతున్న సమస్యలను ఆ పుస్తకంలో నమోదు చేసేలా చర్యలు తీసుకొన్నారు. అనంతరం ఆ సమస్యలన్నింటిని నమోదు చేయించి ఆయా శాఖల అధికారులకు అందించి పరిష్కరించే ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజలకు సమస్య పరిష్కారమైనట్లు ఎమ్మెల్యే మేకపాటి రాతపూర్వకంగా తెలియచేస్తూ ప్రస్తుతం నిర్వహిస్తున్న విజయాభివయాత్రలో వాటిని అందచేస్తున్నారు. రాష్ట్రంలోనే ఏ శాసనసభ్యుడు చేయని విధంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వినూత్న రీతిలో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారనేందుకు ఇదో నిదర్శనం.

కందుకూరుకు బొట్ల రాకతో

బలహీన వర్గాలలో నూతనోత్సాహం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: గత కొంతకాలంగా వైసీపీ అధిష్టానం కందుకూరు నియోజకవర్గం అసెంబ్లీ సీటు బీసీలకు కేటాయిస్తుందని ప్రచారం జరుగుతున్న సందర్భంలో పేరు పరిశీలనలో ఉన్న నేపథ్యంలో బుధవారం బొట్ల రామారావు కందుకూరు నియోజకవర్గం వచ్చిన సందర్భంగా బలహీనవర్గాలు బీసీ ఎస్సీ సామాజిక వర్గాలు తమ వాడు వచ్చాడు కదా అదే మాకు సంతోషమని కేక పుట్టించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు విభాగ రాష్ట్ర నాయకులు బొట్ల రామారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన పరిమితి చెందిన నాయకునిగా వ్యాఖ్యలు చేశారు ఒకవైపు పత్రిక సమావేశం ముఖ్య ఉద్దేశమేమిటిని ఎమ్మెల్యే ఇతర వైసిపి నాయకులకు ఉన్న సమావేశం ఏర్పాటులోని అర్థం ఏమిటని విలేకరుల ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇస్తూ సమావేశం కొనసాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ముందుగా బలహీన వర్గాల పక్షాన నిరంతరం అండగా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కందుకూరు నియోజకవర్గ అసెంబ్లీ సీటు బీసీలకు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారని అందులో భాగంగా తన పేరు పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఒకవేళ తనకే సీటు కేటాయిస్తే మా ఎమ్మెల్యే మహేందర్ రెడ్డిని ఇతర వైసిపి నాయకులను కలుపుకొని అందరం కలిసి వైసీపీకి విజయం అందించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ముందుకు సాగుతామని స్పష్టంగా పేర్కొన్నారు ఇదే సందర్భంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ బీసీ నాయకునిగా జిల్లాలో నారా భువనేశ్వరి నిర్వహిస్తున్న నిజం కావాలి కార్యక్రమం అసలు రూపాన్ని వివరించేందుకే పత్రిక సమావేశం పెట్టానని స్థానిక వైసీపీ నాయకులకు సమాచారం అందించారని ఎవరి పనుల్లో వారు ఉన్నారని మేమంతా ఒకే కుటుంబం అని అన్నారు. సంక్షేమ పథకాలకు మధ్యవర్తులు దలారులు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయటం నిజం కాదా అని ప్రశ్నించారు గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సమయంలో సంక్షేమ పథకం లభించాలంటే మధ్యవర్తులు జన్మభూమి కమిటీ సభ్యులు అవసరం ఉండేదని ఈరోజు పైసా ఖర్చు లేకుండా అన్ని సంక్షేమ పథకాలు నేరుగా అర్హత కలిగిన పేద వర్గాలకు రావటం లేదా అని అది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని రానున్న ఎన్నికల్లో మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం తథ్యమని అన్నారు అది స్థానం తనకు సీటు కేటాయిస్తే అన్ని వర్గాలను కలుపుకొని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు ఈ సమావేశంలో వైసీపీ నాయకులు చిరంజీవి రెడ్డి సుబ్బారెడ్డి వేణు ప్రకాష్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్ టి ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ను బుధవారం జడ్పీ సీఈవో చిరంజీవి ఆవిష్కరించారు. జడ్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డ్వామా పీడి వెంకట్రావు, ఎక్సైజ్ సీఐ అరవ రత్నం, ఎన్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పులి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికురాలు మృతి

విశాలాంధ్ర -మర్రిపాడు: మండలపరిధిలోని ఇర్లపాడు ఎంపీపీ స్కూల్ నందు మిడ్డే మిల్స్ ఏజన్సీగా ఇరవై సంవత్సరాల నుండి పనిచేస్తున్న సుభాషిణి(32) అనారోగ్యం తో మృతి చెందింది. వంట రూములో మధ్యాహ్న భోజనం వండుతూ పొగ పీల్చుకుని ఊపిరి తిత్తుల క్యాన్సర్ వచ్చిందని డాక్టర్లు చెప్పారు,అప్పటి నుండి ఆ వ్యాధితో బాధపడుతు కొన్ని నెలల నుండి మృత్యుతో పోరాడి బుదవారం తెల్లవారు జామున నెల్లూరు పెద్ద హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మృతి చెందారు. బాడీని సొంత గ్రామం ఇర్లపాడు తీసుకొని వచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు.ఆమెకు భర్త,కుమారుడు ఉన్నారు. వారి కుటుంబానికి సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య సంతాపాన్ని తెలిపారు.మృతి చెందిన మధ్యాహ్న భోజన కార్మికురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రత్నయ్య డిమాండ్ చేశారు.

ఆదర్శవంతంగా పకృతి సేద్యం:డిపిఎం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం తూమా య గ్రామంలో జడ్‌బిఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) పరిశీలించిన జడ్‌బిఎన్ఎఫ్ డిపి ఎం మాలకొండయ్య, తుమాయి లో ఐసిఆర్ పి పులగల.సుధాకర్ అధ్వర్యంలో జరుగుతున్న ఎటిఎం మోడల్ జడ్ బి ఎన్ఎఫ్ (పకృతి వ్యవసాయం) ఉజడ్ బిఎన్ ఎఫ్‌డీపీ ఎం మాలకొండయ్య బుధవారం పరిశీల న చేసి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కెల్లా చాలా ఆదర్శవంతంగా ప్రకృతి సేద్యం జరుగుతున్నది అని ఐసిఆర్ పి పులగల సుధాకర్ ని అభినందించడం జరిగింది.

విద్యార్థులకు అభినందన సభ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రగతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఈ అభ్యాస్ అకాడమీ వారు జనవరి 7వతేదిన నెల్లూరు లో నిర్వహించిన సైన్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో స్టేట్ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. వీరిలో కళ్ళ నిత్యప్రియ స్టేట్ మొదటి ర్యాంకున్నరం ప్రవీణ్ కుమార్ స్టేట్ మొదటి ర్యాంక్,కె రాఘవ రెడ్డి స్టేట్ 2 వ ర్యాంక్, వెంకట కౌశిక్ స్టేట్ 3 వ ర్యాంక్ లు సాధించారు. వీరి అందరినీ కరస్పాండెంట్ ఎస్ రామ మోహన్ రెడ్డి, డైరెక్టర్ అమరావతి, ఉపాధ్యాయులు అభినందించారు. అదే విధంగా నేషనల్ అనిలిటికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో కూడా నేషనల్ 7,8,9,10 ర్యాంకులు సాధించారని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : ఎమ్మెల్యే మేకపాటి

: రూ.3.50కోట్లతో సంక్షేమాభివృద్ధికి నిధులు - భిల్లుపాడు విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరిన మేరకు ప్రతి గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలన్నింటిని కల్పిస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం చేజర్ల మండలం భిల్లుపాడు గ్రామంలో విజయీభవ యాత్రను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలందరితో మాట్లాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపొందించుకుని పనిచేస్తున్నామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో ఇప్పటి వరకు రూ.16లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఇంటిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాల ద్వారా, ఇతర అభివృద్ధి నిధుల ద్వారా రూ.3.50 కోట్ల వరకు సంక్షేమాన్ని అందచేశారని వివరించారు. గ్రామంలో 8 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేయడం జరిగిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన నూతన సంస్కరణలతో, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఏర్పాటు చేసిన రెవెన్యూ సమన్వయకమిటీ సభ్యుల సహకారంతో భిల్లుపాడు గ్రామంలో 97 మంది రైతులకు చెందిన సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. ఇందులో సర్వీస్ ఇనాం కింద30 ఎకరాలు, సాదాబైనామా కింద 5 ఎకరాలు, అసైన్ మెంట్ హక్కు మంది కింద 5 మందికి 8 ఎకరాలు, 27మంది రైతులకు నోషనల్ ఖాతాలు పరిష్కారం కావడంతో 45 ఎకరాల్లో రైతులకు సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. గ్రామంలో ఎఫ్ డిఆర్ నిధుల ద్వారా రూ.30లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో మేం చేసిందే చెప్పామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన విధంగా మిగిలిన సీసీ రోడ్లు, ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నామని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకంతో ఇప్పటి వరకు గ్రామస్తులు 23 సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిలో 18 సమస్యలు పరిష్కరించామని అన్నారు. వాలంటీర్ల సహకారంతో ప్రజలు ఎవరైనా సమస్యలు తెలిపితే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పరిష్కరిస్తున్నామని, ప్రజలు ఈ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ పీర్ల పార్థసారధి, నాయకులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాగార్జున తదితరులు ఉన్నారు.

ఘనంగా సూర్య బార్ అధినేత పివిఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు 24వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మదిర మధు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.24వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు పివిఆర్ ని ఘనంగా సన్మానించి, కేకుకోసి పుష్పగుచ్చం అందజేసి చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

రేషన్ డీలర్లతో ఇంచార్జీ తాహసిల్దార్ సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని రేషన్ డీలర్ తో రాపూరు తాసిల్దార్ కార్యాలయంలో బుదవారం ఇంచార్జ్ తాహసిల్దార్ (డి.టి) సురేఖ ఆధ్వర్యంలో ఆర్ఐ సతీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ హరిబాబు సమా వేశం నిర్వహించారు. డీలర్ల కుఇంచార్జీ తహసీల్దార్ సురేఖ తెలియ జెస్తూ రేషన్ షాప్ ఉడీలర్ల పొద్దున 7 గంటల కు ప్రారంభించి 200 కార్డులకు రేషన్ సరుకులు బి య్యాన్ని ఒక్క రోజు లోనే ఇవ్వాలని మరియు అంగన్వాడి సరుకులను కూడా సమయానికి ఇవ్వాలని,మీకు ఎటువంటి సమస్య లు ఉన్నా మా దృష్టికి తీసుకొని వస్తే మేము డీఎ స్ట్ ఆఫీస్ కి తెలియ జేస్తామని,పలుసూచనలను తెలి యచేసిన ఇన్చార్జి తహసీల్దార్ (డి. టీ) సురేఖ, ఆర్ఐ సతీష్ కుమార్ సీనియర్ అసి స్టెంట్ హరిబాబు డీలర్లకు వివరించారు.

డాక్టర్ పెరుగు రామకృష్ణకు
ప్లేటో అంతర్జాతీయ పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సోక్రటీసు శిష్యులలో అగ్రగణ్యుడు ప్లేటో ఏథెన్స్ లోని ఒక భాగ్య వంతుల కుటుంబంలో జన్మించాడు. గొప్ప గ్రీకు తత్వజ్ఞుల త్రయము (సోక్రటీసు, ప్లేటో, ఆరిస్టాటిల్) లో రెండవ వాడైన ప్లేటో, ఆరిస్టాటిల్ తో కలసి పాశ్చాత్య సంస్కృతికి పునాదులు నిర్మించాడు. సోక్రటీసుతో పరిచయం అయ్యాక అతని మేధానైశిత్యానికి ముగ్ధుడై తత్వశాస్త్రం పట్ల ఆకర్షితుడయ్యాడు. ఇతర శిష్యులతో కలిసి సోక్రటీసు వెంట అతని తత్వ చర్చలు వింటూ ఏథెన్స్ వీధులలో తిరిగేవాడు. సోక్రటీసు మరణం తర్వాత అతని భావాలను ప్రపంచానికి చాటిచెప్పాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. యౌవన దశలోవిద్యకు భౌతిక, వైజ్ఞానిక విషయాలలో సంబంధం ఉంటుంది. సంగీత సాహిత్యాలు బుద్దిని వికసింపజేయటానికి, వ్యాయామం దేహబలాన్ని వృద్ది చేయటానికి ఉపయోగిస్తాయి. వ్యక్తి తన అభిరుచులు, శక్తి, సామర్థ్యాలను బట్టి యుక్తమైన వృత్తిని అనుసరించటానికి విద్య ఉపయోగపడాలి అని ప్లేటో అభిప్రాయము.ఇటువంటి మహత్తర మైన తత్వ వేత్త, సృజనకారుడు పేరుమీద ఇచ్చే అంతర్జాతీయ అవార్డు ఎంపిక చేసిన విశ్వ కవులు రచయితల సరసన అంతర్జాలం ద్వారా అందుకున్నారు ఆంధ్రప్రదేశ్ కి చెందిన సుప్రసిద్ధ తెలుగుకవి అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెరుగు రామకృష్ణ.యూరప్ కి చెందిన ది ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ రైటర్స్ ఆర్టిస్ట్స్ ఈ ఏడాది తొలి అంతర్జాతీయ పురస్కారం ప్లేటో పేరుమీద ప్రదానం చేయతలపెట్టారు. ప్లేటో ప్రతిపాదించిన జ్ఞానం,నిగ్రహం,ధైర్యం, న్యాయం లాంటి అంశాలు ఇప్పటికీ సజీవంగా వర్తమానజీవితాల్లోప్రయాణిస్తుండడం వల్ల ఆ దిశగా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేసి భావి తరాలకు ఆదర్శంగా వుంటున్న ప్రతిభా మూర్తులను ఎంపిక చేసి అవార్డులు ప్రదానం చేసినట్లు స్పెయిన్ దేశంలోని బార్సిలోన నుండి నిర్వా హకులు తెలిపారు.ఇప్పటికే పలుదేశాల ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, మెడల్స్ అందుకున్న అంతర్జాతీయ కవిడా పెరుగును ఎందరోదేశవిదేశీకవులుఅభినందలతో శుభాకాంక్షలు అందించారు

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బోగోలు కు చెందిన షేక్ జమీర్ అన్న కుమారుడు షేక్ ఆఫ్రిద్ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణంలోని క్రిష్ణం రాజేశ్వరమ్మ కల్యాణ మండపంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వరుడు ఆఫ్రిద్ ని ఆశీర్వదించారు. అనంతరం కావలి పట్టణంలోని బృందావన కాలనీ కళ్యాణ మండపం నందు జరిగిన బచ్చు గాయత్రి - బచ్చు విశ్వతేజ ల కుమార్తె, కుమారుల బారసాల, నామకరణం కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. పలువురు ఆయనను ఆత్మీయంగా పలకరించారు.

జై భారత్ పార్టీని గెలిపించండి: ముప్పాళ్ళ

విశాలాంధ్ర-ఉదయగిరి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భారత్ పార్టీని గెలిపించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పాళ్ళ శ్రీరామరాజు పేర్కొన్నారు జై భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ ఏర్పాటు చేసిన పార్టీ అని అన్నారు తమ పార్టీ రానున్న ఎన్నికల్లో గెలుపొందితే నియోజకవర్గానికి 100 కోట్లు గ్రామపంచాయతీకి గ్రామ కోటి రూపాయలు ప్రతి నియోజక వర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు మహిళలు 50 శాతం తమ గ్రామంలో మద్యం వద్దంటే ఆ గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధం నిషేదిస్తామన్నారు అనంతరం ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు జయభారత్ పార్టీ కరపత్రాలను పంచిపెట్టారు.

నవాపేట ఎస్సి కాలనీ పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజ శశిర్ పంచాయతీ లోని బిట్ 3 సచివాలయం పరిధిలోని నవాపేట ఎస్ సి కాలనీ లో వెలసి వున్న పోలేరమ్మ ప్రతి మంగళవారం ప్రత్యేక పూజలు, ఉభయాలు అత్యంత వైభవంగా శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ మరియు శ్రీరాధ సమేత శ్రీ గోపాలకృష్ణ దేవాలయ ధర్మకర్తలు మరియు కార్యా నిర్వాహకులు శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు పోలయ్య కుటుంబ సభ్యులు ప్రతి మంగళవారం దగ్గరుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉభయ కర్తలచే నిర్వహింపజేస్తారు.

పోలేరమ్మను దర్శించుకున్న కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలోని అల్లూరు మండలం తూర్పు గోగులపల్లిలో జరిగిన శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం రాత్రి పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకులు బీద గిరిధర్, పసగాటి శ్రీనివాసులు తో కలసి క్రిష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన ఆహ్వాన కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి ని శాలువాలతో సత్కరించి బొకే లు అందజేశారు. మంగళ వాయిద్యాలు, భారీ జన సందోహం యొక్క ఆప్యాయతల నడుమ ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. క్రిష్ణారెడ్డి కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరు మండల అల్లుడిగా తూర్పు గోగులపల్లి ప్రజలు చూపిన ఆప్యాయత ఎప్పటికీ మరచిపోనని అన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని అల్లిపురం 12 /1 సచివాల యంలో బుధవారం ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ గతంలో ఐదు లక్షల రూపాయల వరకు ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని 25 లక్షలకు పెంచి పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సందర్భంగా 340 మంది అర్హులకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మురళి రెడ్డి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ప్రకటన

ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్, లేగుంటపాడు (పోస్ట్), కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. సందు C.C.No.5555/2023 in W.P.No. 13382/2022, R.C.No.2970/C1/2022, Dated: 25-1-2024 DEO Nellore వారి ఉత్తర్వుల ప్రకారం రెండు SGT పోస్టులు OC (G) మరియు BCA (W) భర్తీ చేయు టకు దర ఖాస్తులు కోరడమైనది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1.డిపార్ట్మెంట్ నామినీచే ప్రవేశపరీక్ష ద్వారా ఎంపిక చేయబడును. 2. వయోపరిమితి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎంపిక చేయ బడును. 3.ప్రభుత్వ నిబంధనల మేరకు Inter, T.T.C మరియు TET అర్హత కలిగి ఉండాలి.

దరఖాస్తు చేసుకోవలసిన తేదీ: 08-02-2024.

చిరునామా:
Correspondant Aided Elementry School, Leguntapadu (Po), Kovur Mandal, SPSR Nellore District.
Note: పోస్టల్ ఆలస్యమునకు మేము బాధ్యులము కాము.
Subject to out come of C.C.No.5555/2023 Hon'ble High Court.

చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర రెడ్డి పాల్గొని కంప్యూటర్ బటన్ నొక్కి ఈ నిధులు విడు దల చేశారు మండలంలోని 1227 పొదుపు సంఘాలకు ఈ నిధులు విడుదల చేశారు.పొదుపు సంఘాలకు వడ్డీ రాయితీ క్రింద ప్రభుత్వం నిధుల్లో విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే ఇప్పుడు విడుదల చేసిన నిధులు నాలుగోవ విడతకు చెందినవి వెలుగు కార్యాలయం నిర్వహించిన ఈ నిధులు పంపిణీ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎన్ విజయమ్మ జెడ్పిటిసి అర్జమ్మ మరియు వైసీపీ నాయకులు వెలిచర్ల ధనకోటి కోటు కోటి లింగం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెలిచర్ల చంద్ర శేఖర్ మరి యు వెలుగు కార్యాలయ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు

టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి తెలుగుదేశంపార్టీలో చేరారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఆయన హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికిచేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు మాజీ మంత్రి నారాయణతో కలిసి రమణారెడ్డి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం తన అభిప్రాయాన్ని తెలియజేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ఎల్సీ రమణారెడ్డికి చంద్రబాబు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన రమణారెడ్డిని అధినేత చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణ అభినందించారు. ఎల్సీ రమణారెడ్డి టీడీపీలో చేరడంతో ఆయన అభిమానులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, హర్షం వ్యక్తం చేశారు.

విశ్వేశ్వర శర్మ సేవా -సాహిత్య పురస్కారాల ప్రదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నెల్లూరు లోని ఆదిత్య డిగ్రీ కళాశాల నందు రచయిత పంచాగ్నుల విశ్వేశ్వర శర్మ జ్ఞాపకార్థం ప్రముఖులకు అవార్డుల ప్రదానం ఘనంగా జరిగింది. ముందుగా విశ్వేశ్వర శర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి.ఎస్.టి.అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ సి.హెచ్.ఉషా కిరణ్ మాట్లాడుతూ సేవా తత్పరులు రచయిత విశ్వేశ్వర శర్మ మన మధ్య లేకపోయినా ఆయన గుర్తుగా ప్రముఖులకు అవార్డులు అందజేస్తున్న మురళీమోహన్ రాజును అభినందించారు. అనంతరం రచయిత రాచపాలెం రఘు, కవి జంజం కోదండరామయ్యకు సాహితీ రత్న అందజేశారు. డాక్టర్ చీదరాల చెన్నయ్య, దూబిశెట్టి కళ్యాణి లకు సేవారత్న అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, బొనిగి ఆనందయ్య, ఎస్.వి.రమేష్ బాబు, అందే శ్రీనివాసులు, ఎన్.బలరామయ్య నాయుడు, టి.వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, గంటా రవికుమార్, దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీ ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి: జిల్లా స్థాయి ట్రెజరీ ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు బుధవారం స్థానిక కదిరి కార్యాలయంలో ఫిబ్రవరి 5 6 తేదీలలో జిల్లాస్థాయి ట్రెజరీ క్రీడా పోటీలు జరుగునని అన్నారు విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురైన ఉద్యోగులకు క్రీడలు వ్యాయామం ఎంతగానో సహరిస్తుందని అన్నారు ఈ సందర్భంగా ట్రెజరీ కార్యాలయంలో కరపత్రాలను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి కిరణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు గోడ సుబ్రహ్మణ్యం ఉప ఖజానాధికారిణి చిట్టేటి మమత వింజమూర్ ఉప ఖజానాధికారి దయాకర్ ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షులు సీనియర్ అకౌంటెంట్స్ బొమ్మ తట్టు శ్రీహరి సీనియర్ అకౌంటెంట్ కిషోర్ కుమార్ కమిటీ సభ్యులు నరేంద్ర చంద్ర ఆతిథ్య మాలకొండ రావు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి : మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందచేస్తూ చిన్నారులకు అవసరమైన నూతన విషయాలను నేర్పిస్తూ అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు నియోజక వర్గంలోని పలు మండలాల నుండి నూతనంగా ఉద్యోగాలు పొందిన ఒక అంగన్ వాడీ కార్యకర్త, 9 మంది సహాయకులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీల వంటి వారి బాధ్యతను మీకు అప్పగిస్తున్నారని, క్రమం తప్పకుండా వారికి సూచనలు, సలహాలు అందించ డంతో పాటు పౌష్టికాహారం అందచేసే విధంగా చూడాలని అన్నారు.వారి వెంట ఐసీడీయస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

నియంతృత్వపాలన సాగిస్తున్న వైసీపీకి చరమగీతం పాడుదాం

- మాజీ మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వైసీపీ పాలనలో స్వేచ్ఛగా బతకలేని స్థితికి చేరుకున్న ప్రజలు జగన్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమైన రాష్ట్రప్రజలు అని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగిన చంద్రబాబు పరిపాలన ప్రజాదరణతో రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్ల మెజార్టీతో గెలవనున్న టీడీపీ అనినెల్లూరు 51వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీకిఅనూహ్యస్పందనప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మాజీమంత్రి డాక్టర్.పొంగూరు నారాయణ కనక మహల్ సెంటర్ నుండి బోసుబొమ్మ వరకు ఉన్న ప్రతి దుకాణానికి, ఇంటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీచేశారు. వైసీపీ నియంతృత్వ పాలనతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని. ఇప్పుడు ప్రజలంతా గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తుచేసుకుంటూ చంద్రబాబు పరిపాలనే మేలని అనుకుంటున్నారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. నగర నియోజకవర్గపరిధిలోవైసీపీనేతల అరాచకాలువారి ఒత్తిడితో అధికారుల తీరు ఘోరంగా ఉందని తెలిపారు. వ్యాపారాలు, దుకాణాలు నిర్వహించుకోవాలంటేనే వారి వల్ల ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అనంతరం రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నగరంలో పర్యటిస్తున్న ప్పుడు అనూహ్యమైన స్పందన ప్రజల నుంచి వస్తుందన్నారు. టీడీపీ హయాంలో నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో అనునిత్యం ప్రజల కోసం కష్టపడ్డారన్నారు. ఈసారి మీరే రావాలని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 51వ డివిజన్ క్లస్టర్ ప్రశాంత్, యూనిట్ ఇంచార్జి వాసు, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, ఖయ్యూమ్, రాజేష్ సందేష్, బున్ని, భాస్కర్ ,సీనియర్ న్యాయవాది నన్నే సాహెబ్,51డివిజన్టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పై ప్రత్యేక దృష్టి :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వంఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించి, ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేయాలనికలెక్టర్ ఎంహరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైయస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ, కార్డుల పంపిణీ, సచివాలయాల్లో రెవెన్యూ వసూళ్లు, కుల గణన, జగనన్నకు చెబుదాం జగనన్నకు చెబుదాం తదితర విషయాలపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు,తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో బుధవారం తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 శిబిరాల్లో ఓపి రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని, క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సురక్ష 1.0 లో గుర్తించిన రిఫరల్ కేసులు, కంటి వెలుగు కు సంబంధించి క్యాటరాక్ట్ ఆపరేషన్లు పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేసి త్వరగా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపైఎం పిడిఒలు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కేవైసీ త్వరగా పూర్తిచేసి కార్డుల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కులగణన వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలు నిర్ణీత గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. గత వారం 23 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, ఇందులో సక్రమంగా ఎండార్స్మెంట్ ఇవ్వనందువల్ల సాంకేతిక కారణాలతో 6 అర్జీలు రీఓపెన్ అయినట్లు కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల హెచ్ ఓ డి లు, నోడల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు జగనన్నకు చెబుదాం అర్జీలను ప్రతిరోజు పరిశీలించి సరైన పద్ధతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. ఈనెల ఒకటి నుంచి అన్ని రేషన్ దుకాణాలకు బియ్యాన్ని సకాలంలో తరలించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం సరుకులు, వైయస్సార్ సంపూర్ణ పోషణ స్టాక్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఎత్తు, బరువును నమోదు చేసే ప్రక్రియను మొదలుపెట్టాలని, అంగన్వాడీలో చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో బి చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డీఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, హౌసింగ్ పీడీ నాగరాజు, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, నుడా విసి బాపిరెడ్డి, మత్స్య, పశుసంవర్ధక శాఖ జేడీలు నాగేశ్వరావు, మహేశ్వరుడు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు హైదరాబాద్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడుకు భారత అత్యున్నత రెండవ పురస్కారం పద్మవిభూషణ్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నిత్యాన్నదాత కంచి పరమే శ్వరరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకుని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. వెంకయ్యానా యుడును కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్రరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

నెల్లూరు సిటీ, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332